ధర్మపురి క్షేత్రంలో భక్తుల రద్దీ..

ధర్మపురి,ఫిబ్రవరి 13 : నవనారసింహ క్షేత్రాల్లో ఒకటైన ధర్మపురి క్షేత్రంలో మంగళవారం భక్తుల రద్దీ కనిపించింది. వివిధ ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకున్న భక్తులు మొదట గోదావరిలో స్నానాలాచరించి సంకల్పాది పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధాన దేవాలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో స్వామివార్లను దర్శించుకొని పట్టె నామాలు కోరమీసాలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొన్నారు.

కోర్టుకు వస్తే సొంతింటికి వచ్చినట్టుంది

ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి

జగిత్యాల, ఫిబ్రవరి 13: జగిత్యాల కోర్టుకు వస్తే సొంతింటికి వచ్చినట్లుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జగిత్యాల జిల్లా కోర్టులో నిర్మించిన హాల్‌ను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తాను న్యాయవాదిగా పని చేసిన రోజులను గుర్తుచేసుకున్నారు. కోర్టులో ఫ్లోరింగ్, లిఫ్ట్, అదనపు అంతస్తు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, తాను 2018 అసెం బ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన, తర్వాత జరిగిన మండలి ఎన్నికల్లో విజయం సాధించానని గుర్తుచేశారు. భవిష్యత్‌లో కూడా మీ సహకారం ఉంటుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. బార్ అసోసియేషన్ సభ్యులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీపాల్ రెడ్డి, బండ భాస్కర్‌రెడ్డి, తాండ్ర సురేందర్, గుంటి జగదీశ్వర్, అంజ య్య, మధుసూదన్‌రెడ్డి, బెత్తెపు లక్ష్మణ్, శ్రీరాములు, శంకర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, రేపల్లె హరికృష్ణ ఉన్నారు.

కోర్టులో పనులను పరిశీలిస్తున్న జీవన్ రెడ్డి

కాంగ్రెస్‌తోనే బలహీనవర్గాలకు న్యాయం

కాంగ్రెస్ పాలనలోనే బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. వారి హక్కుల రక్షణలో బీఆర్‌ఎస్ విఫలమైందని ఆరోపించారు. జగిత్యాలలోని ఇందిరాభవన్‌లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. కానీ బీఆర్‌ఎస్ సర్కారు చట్టాన్ని సాకుగా చూపి ఖాళీ అయిన మహిళల స్థానాలను భర్తీ చేయడంలేదని ఆక్షేపించారు. జగిత్యాల మున్సిపల్, మండల పరిషత్ చైర్‌పర్సన్ స్థానాలు ఖాళీ అయి ఏండ్లు దాటుతున్నా భర్తీ చేయకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. మహిళలు, బలహీనవర్గాలు కొనసాగాల్సిన పదవుల్లో అగ్రవర్ణాలు చేపట్టారన్నారు. రాహుల్‌గాంధీ ఆలోచన మేరకు రాష్ట్రంలో కుల గణన చేపడుతున్నామని తెలిపారు.

కథలాపూర్ నుంచి నల్లగొండకు వెళ్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నల్లగొండ సభకు తరలిన శ్రేణులు

కథలాపూర్, ఫిబ్రవరి 13: నల్లగొండలో మాజీ సీఎం కేసీఆర్ హాజరైన సభకు బీఆర్‌ఎస్ మండల నాయకులు మంగళవారం తరలివెళ్లారు. గులాబీ జెండాలతో అలంకరించిన వాహనాల్లో బయల్దేరారు. వెళ్లినవారిలో వైస్ ఎంపీపీ గండ్ర కిరణ్‌రావు, ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, నాయకులు బద్దం మహేందర్‌రెడ్డి, ఎండీ రఫీ, గడ్డం శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, ఏజీబీ మహేందర్, తరి రమేశ్, రాచర్ల రవి, తిరుజానీ, మహేశ్, రమేశ్, జలేందర్ ఉన్నారు.

కోరుట్ల మున్సిపల్ కమిషనర్‌గా తిరుపతి

కోరుట్ల, ఫిబ్రవరి 13: కోరుట్ల మున్సిపల్ కమిషనర్‌గా తిరుపతి నియమితులయ్యారు. ఇక్కడ కమిషనర్‌గా పని చేసిన రాజేశ్వర్ బదిలీపై వెళ్లనున్నారు. కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో ఆర్వోగా విధులు నిర్వహిస్తున్న తిరుపతిని కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

మల్యాల మార్కెట్ కమిటీ పాలకవర్గం రద్దు

మల్యాల, ఫిబ్రవరి 13 : మల్యాల మార్కెట్ కమిటీకి గత ప్రభుత్వం నియమించిన పాలక మండలిని రద్దు చేస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. మార్కెట్ కమిటీ చైర్మన్ కొరండ్ల నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఆసం శివకుమార్‌ను తొలగిస్తున్నట్లు సీఎస్ రఘునందన్‌రావు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పాలకమండలి స్థానంలో జిల్లా మార్కెటింగ్ అధికారికి పర్సన్ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.

ధర్మపురి,ఫిబ్రవరి13: ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. అధ్యక్షుడిగా అయ్యోరి రాజేశ్, సభ్యులుగా 18 మంది సభ్యులతో కూడిన కమిటీని తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నది. ఈ సందర్భంగా తమకు అవకాశం కల్పించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాజేశ్‌కుమార్, పాలకవర్గ బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కేసీఆర్ పాలనలోనే ఆలయాల అభివృద్ధి

బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత రమణారావు

పెగడపల్లి, ఫిబ్రవరి 13: కేసీఆర్ పాలనలోనే ఆలయాలన్నీ అభివృద్ధి చెందాయని బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత, పెగడపల్లి పీఏసీఎస్ చైర్మన్ వోరుగంటి రమణారావు అన్నారు. మంగళవారం పెగడపల్లిలోని స్వయంభూ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శివదీక్ష స్వాములకు భిక్ష పెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలో ధూపదీప నైవేద్య పథకం కింద విరివిగా నిధులు మంజూరయ్యాయని చెప్పారు. ఆయన వెంట విండో సీఈవో గోపాల్‌రెడ్డి, ఆలయ కమిటీ మెంబర్లు శ్రీనివాస్, కరుణాకర్‌రావు, ప్రవీణ్‌రావు, రమణారెడ్డి, వెంకటేశం, రమణారావు యువసేన బాధ్యుడు రాజశేఖర్ ఉన్నారు.

గ్రామస్తులు పట్టుకున్న మొసలి

వ్యవసాయ బావిలో మొసలి

రాయికల్, ఫిబ్రవరి 13: మండలంలోని దానపల్లికి చెందిన కుర్ర రాజశేఖర్ పంట పొలంలోని వ్యవసాయబావిలో మంగళవారం గ్రామస్తులు మొసలిని గుర్తించారు. వలలు వేసి పట్టుకొని తాజా మాజీ సర్పంచ్ భూక్యారవీందర్ జమున సమక్షంలో ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు.

జగిత్యాల డీఎస్పీగా రఘుచందర్

డీఎస్పీ రఘుచందర్

జగిత్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 13: జగిత్యాల డీఎస్పీగా రఘుచందర్‌ను నియమిస్తూ డీజీపీ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడి డీఎస్పీ ఎన్. వెంకటస్వామిని హైద్రాబాద్ సిటీ హెడ్ క్వార్టర్‌లోని సీపీటీసీ ఏసీపీగా బదిలీ చేయగా, ఆయన స్థానంలో వరంగల్ జిల్లా వర్ధన్నపేట ఏసీపీ రఘుచందర్‌ను నియమించారు. మెట్‌పల్లి డీఎస్పీ రవీందర్‌రెడ్డిని డీజీపీ ఆఫీసుకు, మెట్‌పల్లి డీఎస్పీగా హైదరాబాద్‌లో సైబర్ సెక్యూరిటీ వింగ్‌కు ఉమామహేశ్వర్‌రావును ట్రాన్స్‌ఫర్‌పై పంపించారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మానిక్యం గంగాధర్ S/o. మల్లయ్య R/o. గణేష్‌నగర్, జగిత్యాల టౌన్ & జిల్లా గారు మార్టిగేజ్ లోను నిమిత్తము జగిత్యాల టౌన్‌లోని అరవింద్ నగర్‌లో సర్వేనెం. 137/ఋ, విస్తీర్ణం 181.50 చ.గ.లలో గల ఇల్లు నెం. 1-5-52/7/1/A, గల దానిని నాక్లయింటు ADITYA BIRLA HOUSING FINANCE LTD కరీంనగర్ బ్రాంచ్ గారికి తనఖా పెట్టుటకు దరఖాస్తు సమర్పించియున్నారు. లోగడ మానిక్యం గంగాధర్ గారు ఇట్టి ఇంటిని కరండ్ల జగన్ S/o. నీలయ్య, కరండ్ల అశోక్ S/o. వెంకటేశ్వ ఇద్దరి నివాసం జగిత్యాల గార్ల నుండి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 8102/2018 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిష్టర్డ్ రిలీజ్ డీడ్ నెం.1259/2016 పోయినదని మానిక్యం గంగాధర్ గారు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంటు పై లేదా పై ప్రాపర్టీ పై ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో " ఆదిత్య బిర్లా హౌజింగ్ ఫైనాన్స్" కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: సాన చంద్రమోహన్
అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్.
సెల్ :9666077777, 9141499999

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All

BUILDING FOR SALE

★గోదావరిఖని జీఎం కాలనీ లోని మేయిన్ రోడ్‌కు ఉన్న డబుల్ బెడ్ రూం గల బిల్డింగ్ అమ్మబడును. మధ్య వర్తులు లేరు, ఇంటి ఓనర్ సెల్ : 7383437307
NTK-317412

సంపాదించుకోవచ్చు

★మీ ఇంటి వద్ద ఉండి రోజుకు 2 గం|| చేతివ్రాత ద్వారా నెలకు 10 వే||ల నుండి 15 వే||ల వరకు సంపాదించుకోవచ్చు. పూర్తి వివరములకు కాల్ చేయండి. సెల్: 6304484084.
NTK-317236

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ప్రశాంతంగా పరీక్షలు రాయండి

కథలాపూర్, ఫిబ్రవరి 13: ఇంటర్ పరీక్షలను విద్యార్థులు ప్రశాంతంగా రాయాలని జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి నారాయణ సూచించారు. మంగళవారం కథలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. 16న ఇంగ్లిష్ ప్రాక్టికల్ పరీక్ష కు విద్యార్థులందరూ హాజరు కావాలన్నారు. ఇంటర్ పరీక్షల టైంటేబుల్ కార్డులను ఆవిష్కరించి విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ గౌసుర్ రహమాన్, అధ్యాపకులు ఉన్నారు.

ధరూర్ స్కూల్‌లో స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలు

జగిత్యాల, ఫిబ్రవరి 13: ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ధరూర్ హైస్కూల్‌లో జిల్లాస్థాయి స్పెల్ విజార్డ్ డ్రామా పోటీలు నిర్వహించారు. డ్రామా స్ట్రీమ్-1 విభాగంలో జడ్పీహెచ్‌ఎస్ రామన్నపేట, స్ట్రీమ్-2లో కేజీబీవీ రాయికల్ విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. స్పెల్ విజార్డ్ స్ట్రీమ్-1లో జడ్పీహెచ్‌ఎస్ కొత్తపేట (రాయికల్ మండలం)స్ట్రీమ్-2లో టీఎస్‌ఎంఎస్ కండ్లపెల్లి జగిత్యాల విద్యార్థి రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయ్యారు. ఇక్కడ ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజశేఖర్, పాటిల్ ధరందీప్, హెడ్మాస్టర్ అబ్దుల్ బాసిత్, నరేందర్‌రావు, ఇతర జిల్లా బాధ్యులు శరత్ బాబు, ప్రేమలత, మోటూరి శ్రీనివాస్, మురళీకృష్ణ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కాలేజీలో అవగాహన సదస్సు

కోరుట్ల, ఫిబ్రవరి 13: పట్టణ శివారు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో మంగళవారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు హెల్మెట్, ప్రెజర్ కుక్కర్, వాటర్ బాటిల్ స్టాండర్డ్స్‌పై గ్రూపుల వారీగా పరీక్షలు నిర్వహించి, ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు ప్రదానం చేశారు ఇక్కడ సంస్థ ఎస్‌పీవో అభిసాయి, రిసోర్స్ పర్సన్ ప్రభాకర్, కళాశాల ప్రిన్సిపాల్ రాం ప్రసాద్, సివిల్, మెకానికల్ విభాగాధిపతులు ఉన్నారు.

స్మార్ట్‌వర్క్‌తోనే ఉత్తమ ఫలితాలు

జగిత్యాల, ఫిబ్రవరి 13: మహిళలు తాము ఎంచుకున్న వృత్తు ల్లో స్మార్ట్‌వర్క్ ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి సత్తమ్మ సూచించారు. రాష్ట్ర ఉపాధి శిక్షణ, నైపుణ్యాభివృద్ధి శాఖల సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జగిత్యాల లోని హోటల్ శివ సాయిలో మహిళలకు వృత్తి నైపుణ్య శిక్షణ, వేతన ఉపాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె కుట్టు శిక్షణ పూర్తిచేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం మాట్లాడారు. మహిళలు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వృత్తులను ఎంచుకోవాలని సూచించారు. ఇక్కడ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఎన్‌వీ దుర్గారెడ్డి, ట్రైనర్ రాయులు, ఎస్‌ఏ లింగమూర్తి ఉన్నారు.

నేడు ప్రత్యేక పూజలు

ధర్మపురి, ఫిబ్రవరి13 : ధర్మపురి నృసింహస్వామి ఆలయంలో బుధవారం వసంత పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు ఉంటాయని ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. ప్రధాన, అనుబంధ ఆలయాల్లో స్వామివార్లకు అభిషేకం, హారతి, మంత్రపుష్పం వైభంగా నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 5గంటలకు స్వామివారి ఊరేగింపు సేవ నిర్వహిస్తామని తెలిపారు.

కరెంట్‌షాక్‌తో బర్రె మృతి

పెగడపల్లి, ఫిబ్రవరి 13: మండలంలోని లింగాపూర్‌లో కరెంట్ షాక్‌తో పొన్నం లచ్చయ్య పాడి బర్రె మృతి చెందింది. ఇంటి సమీపంలో కట్టేసి ఉంచిన బర్రెపై విద్యుత్ తీగ తెగిపడడంతో షాక్‌కు గురై మరణించిందని లచ్చయ్య పేర్కొన్నారు. దీని విలువ రూ.50 వేల వరకు ఉంటుందని, ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరాడు.

మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

పెగడపల్లి, ఫిబ్రవరి 13: జగిత్యాల దరూర్ స్కూల్‌లో మంగళవారం జిల్లా స్థాయిలో నిర్వహించిన ఇంగ్లిష్ స్పెల్ బీ, డ్రామా కాంపిటీషన్‌లో పెగడపల్లి ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపా రు. స్పెల్‌బీలో ఎం.నవ్య ద్వితీయస్థానం, డ్రామా పోటీల్లో నవ్య, శివ నందిని, కళ్యా ణి, మృణాళిని, అంజన, సౌమ్య ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ సుంకరి రవి, ఇంగ్లిష్ టీచర్లు శ్రీరాం శ్రీనివాస్, ఆసీఫ్ పేర్కొన్నారు.

ఎస్‌ఐల బాధ్యతల స్వీకరణ

వెల్గటూర్, ఫిబ్రవరి 13 : వెల్గటూర్ ఎస్‌ఐగా ఇబ్రహీంపట్నం నుంచి బదిలీపై వచ్చిన రాపల్లి ఉమాసాగర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఉమాసాగర్‌కు ఠాణా సిబ్బంది శుభాకాంక్షలు చెప్పారు.

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 13 : ఇబ్రహీంపట్నం ఎస్‌ఐగా అనిల్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్‌ఐ ఉమా సాగర్ వెల్గటూర్‌కు బదిలీపై వెళ్లగా వెల్గటూరు నుంచి అనిల్ ఇక్కడకు వచ్చారు.

ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య

వెల్గటూర్, ఫిబ్రవరి 13 : మండలంలోని తాళ్లపేటకు చెందిన ఎల్కటూరి లక్ష్మీనారాయణ (35) ఆర్థిక ఇబ్బందులతో మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి ఆయన ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకున్నాడని పేర్కొన్నారు. మృతుడి భార్య సౌందర్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. కాగా లక్ష్మీనారాయణకు ఇద్దరు కొడుకులు ఉన్నారు.

సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 13: ఆత్మకూర్‌లో రూ. 5 లక్షల తో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు మంగళవారం గ్రామ ప్రత్యేకాధికారి సంకీర్త్ భూమి పూజ చేశారు. ఇక్కడ కాంగ్రెస్ మండలా ధ్యక్షుడు తిపిరెడ్డి అంజిరెడ్డి, పార్టీ బీసీ వెల్ఫేర్ జిల్లా అధ్యక్షుడు చిలివేరి దిలీప్‌గౌడ్, పాలెపు రాజన్న, భూమారెడ్డి, గంగారెడ్డి, రాజశేఖర్, చిన్నరాజం ఉన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగంపై చిన్నచూపు

మారుతీనగర్, ఫిబ్రవరి 13 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగంపై చిన్నచూపు తగదని ఏబీవీపీ నగర కార్యదర్శి అరవింద్ ఆక్షేపించారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ముందర విద్యారంగానికి 15శాతం బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు అరకొరగా నిధులు కేటాయించారని విమర్శించారు. 30 శాతం నిధులు కేటాయించాలని, లేదంటే ఉద్యమిస్తామని తేల్చిచెప్పారు. సమావేశంలో సంయుక్త కార్యదర్శి అభివెంకట్, కార్యవర్గ సభ్యుడు సాయిరాం ఉన్నారు.

మెట్‌పల్లి కమిషనర్‌గా మోహన్

మెట్‌పల్లి, ఫిబ్రవరి, 13 : మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న మోహన్ నియమితులయ్యారు. గతంలో మెట్‌పల్లి మున్సిపల్‌లో మోహన్ మేనేజర్‌గా పని చేశారు.

అక్రమ నిర్మాణాలపై అధికారుల కొరడా..

కోరుట్ల, ఫిబ్రవరి 13: పట్టణంలో మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపించారు. పట్టణంలో మున్సిపల్ అనుమతి లేకుండా నిర్మించిన కట్టడాలను తొలగించారు. వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ఉత్తరం దిక్కున నాలాను ఆక్రమించి చేపట్టిన నిర్మాణం, 22వ వార్డులో రహదారిపై నిర్మించిన ర్యాంప్, సాయిబాబా టెంపుల్ వెనక హద్ది రాస్తాలో చేపట్టిన నిర్మాణాలను కూల్చివేశారు. ఇక్కడ పట్టణ ప్రణాళిక అధికారి ప్రవీణ్, టీపీఎస్ రమ్య, ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం సభ్యులు ఉన్నారు.

విద్యుత్ అధికారుల సర్వే

మారుతీనగర్, ఫిబ్రవరి 13 : మెట్‌పల్లిలోని ఆయా వార్డుల్లో మంగళవారం విద్యుత్ సిబ్బంది సర్వే చేశారు. సర్కారు అమలు చేయనున్న గృహజ్యోతి పథకానికి అర్హులను ఎంపిక కోసం ఇంటింటికీ వెళ్లి రేషన్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తు రసీదు, విద్యుత్ బిల్లు, ఆధార్ కార్డులను ఫోన్ నంబర్‌తో ఆన్‌లైన్‌లో లింక్ చేశారు.

సమ్మె నోటీసు

జగిత్యాల, ఫిబ్రవరి 13 : కేంద్రం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 16న చేపట్టనున్న సార్వత్రిక సమ్మెలో పాల్గొంటామని ఏఐటీయూసీ అనుబంధ సంఘం గిడ్డంగుల హమాలీ లేబర్ కాంట్రాక్ట్స్ సహకార సంఘం నేతలు మంగళవారం కలెక్టరేట్ ఏవోకు సమ్మె నోటీస్ అందజేశారు. ఇక్కడ ఏఐటీయూసీ నేతలు శ్రీగాధ దేవదాసు, వెన్న మహేశ్, యూనియన్ అధ్యక్షుడు తిరుపతి, దుర్గయ్య, శ్రీనివాస్ ఉన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

మేడిపల్లి, ఫిబ్రవరి 13: మండలంలోని కాచారంలో రూ. 5లక్షల ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు మంగళవారం ప్రత్యేకాధికారి భూమి పూజ చేశారు. మాజీ సర్పంచ్ చిట్యాల సురేశ్, ఎంపీటీసీ మ్యాదరి లక్ష్మి, దేసెట్టి గంగాధర్, బడుగు పోశయ్య, బడుగు నర్సయ్య, రాములు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం

మారుతీనగర్, ఫిబ్రవరి 13 : ఇటీవల మృతి చెందిన నక్క కల్యాణ్ కుటుంబ సభ్యులకు మెట్‌పల్లి డివిజన్ పెయింటర్స్ అండ్ పీవోపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఏశమేని గణేష్ సంఘ సభ్యులతో కలిసి రూ.15వేలు అందజేశారు. అలాగే గాయపడ్డ సంఘ సభ్యులైన షేక్ సోను, ఎర్ర అనిల్, నక్క అజయ్, చిట్యాల శ్యాంకు రెండు వేల చొప్పున అందించారు.

'ఆదర్శ'లో వీడ్కోలు హంగామా

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

మల్లాపూర్, ఫిబ్రవరి 13: మల్లాపూర్ ఆదర్శ స్కూల్‌లో మంగళవారం వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇంటర్ ఫస్టియర్ స్టూడెంట్స్ సెంకడియర్ స్టూడెంట్స్‌కు వీడ్కోలు పలికారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలు, నాటికల ప్రదర్శనలతో సందడి చేశారు. ప్రతిభ చూపిన స్టూడెంట్స్‌కు ప్రిన్సిపాల్ అలీమొద్దీన్ బహుమతులు ప్రదానం చేశారు.

రెండోరోజూ శ్రీవారి బ్రహ్మోత్సవాలు

జోగన్‌పల్లిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

కోరుట్ల రూరల్,ఫిబ్రవరి 13 : మండలంలోని జోగన్‌పల్లి లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు మంగళవారం రెండోరోజూ కొనసాగాయి. స్వామివారికి ప్రత్యేకపూజలు, యాగశాల ప్రవేశం, నిత్యహోమం, ధ్వజారోహణం, తదితర పూజలు చేశారు. కాగా బుధవారం స్వామివారి కల్యాణం జాతర, అన్నదానం ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలకు విరాళం

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 13: గుల్లపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి ఎన్నారై జక్కుల రాజశేఖర్, మనిషా దంపతుల కుమారుడు శివాన్స్ పుట్టినరోజును పురస్కరించుకొని రూ. 5 వేలు విరాళం ఇచ్చారు. మంగళవారం మాజీ సర్పంచ్ జక్కుల తిరుపతి హెచ్‌ఎం కమలారాణికి నగదు అందజేశారు.

ఆలయానికి రూ. 25 వేలు..

కొడిమ్యాల, ఫిబ్రవరి 13: కొడిమ్యాల లక్ష్మీవేంకటేశ్వర ఆలయాభివృద్ధికి చిలువేరి శంకరయ్య-పుష్పలత రూ.25, 116ను విరాళమిచ్చారు. మంగళవారం ఆలయ పూజారి నాగరాజుకు అందజేశారు. ఈ నగదును ఆలయ మిగులు పనులకు వినియోగిస్తామని పూజారి చెప్పారు.

ఆలయాలకు విరాళం

మేడిపల్లి, ఫిబ్రవరి 13 : భీమారం మండలం మన్నెగూడెం శివారులోగల పల్లగుట్లపై నిర్మిస్తున్న శ్రీగణపతి, శ్రీరామ, శ్రీవేణుగోపాలస్వామి, శ్రీఅయ్యప్ప ఆలయాలకు కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామానికి చెందిన రొక్కం మహేందర్ రూ 1.16 లక్షలను విరాళమిచ్చారు. మంగళవారం నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. మాజీ సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, సభ్యులు వడ్ల కొండ లక్ష్మిపతి, కట్కం రమేశ్ తదితరులు మహేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ

పెగడపల్లి, ఫిబ్రవరి 13: పెగడపల్లి తహసీల్దార్‌గా ఆర్. శ్రీనివాస్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ ఫరూఖ్ సిరిసిల్ల జిల్లాకు బదిలీ కాగా, నిర్మల్ జిల్లాల్లో పని చేస్తున్న శ్రీనివాస్‌ను పెగడపల్లికి ట్రాన్స్‌ఫర్ చేశారు. కాగా, బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్‌కు ఏస్‌ఏ ఆంజనేయులు, ఆర్‌ఐ శ్రీనివాస్, ఆఫీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

జేఈఈ మెయిన్స్‌లో విద్యార్థుల సత్తా

కోరుట్ల, ఫిబ్రవరి 13: పట్టణంలోని మాస్టో జూనియర్ కళాశాల విద్యార్థులు జేఈఈ మెయిన్స్ సెషన్ వన్ పరీక్షా ఫలితాల్లో సత్తా చాటారు. మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో అలిశెట్టి శ్రీనిధి, అచ్చ భువనకృతి జాతీయస్థాయి ర్యాంకులు సాధించి జేఈఈ అడ్వాన్స్‌డ్ కు అర్హత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజేశ్ తెలిపారు. వీరిని అధ్యాపకులు అభినందించారు.

ఇటిక్యాల జడ్పీ స్కూల్‌లో వసంత పంచమి

రాయికల్, ఫిబ్రవరి 13 : ఇటిక్యాల జడ్పీ స్కూల్‌లో మంగళవారం ముందస్తు వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. స్కూల్ ఆవరణలోని సరస్వతీమాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. టెన్త్ విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. 2023-24లో ఇన్‌స్పైర్ అవార్డులకు ఎంపికైన నలుగురి విద్యార్థులను అభినందించారు. ఇక్కడ హెచ్‌ఎం సదాశివ్, టీచర్లు గాజెంగి రాజేశం, చెరుకు మహేశ్వరశర్మ, ఎద్దండి రమేశ్, శాంతకుమారి, జియావోద్దీన్, హన్మంతరావు, వి సంపత్‌కుమార్, వీ కిశోర్ ఉన్నారు.

వసంతపంచమికి ఏర్పాట్లు

మల్యాల, ఫిబ్రవరి 13 : మల్యాల మండలంలోని నూకపల్లి జ్ఞాన విజ్ఞాన సరస్వతీ ఆలయంలో బుధవారం వసంత పంచమి సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ వ్యవస్థాపకుడు బండారి కమలాకర్‌రావు, సీఈవో అంగిలి రాజం తెలిపారు. చిన్నారులకు ప్రత్యేక అక్షరభ్యాసం, విద్యార్థులకు విజయ కంకణాధరణ, సరస్వతీ హవనం, అభిషేకాలు తదితర పూజాది కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

పోపా నూతన కార్యవర్గం

మారుతీనగర్, ఫిబ్రవరి 13 : మెట్‌పల్లి మార్కండేయ ఆలయంలో పోపా మెట్‌పల్లి శాఖ నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు కొక్కుల రాజేశ్ ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వంగరి మధుసూదన్, ప్రధాన కార్యదర్శి గాజంగి నాగరాజు, కోశాధికారిగా దాసరి సుధాకర్, గౌరవాధ్యక్షులుగా గుండేటి రాజరత్నాకర్‌తో పాటు ఉపాధ్యక్షులుగా పోతు లక్ష్మణ్, మ్యాన శ్రీనివాస్, మామిడాల లక్ష్మీనారాయణ,మహిళా అధ్యక్షురాలిగా అంగరి వనిత, కార్యదర్శులుగా శేషశయన, శ్రీధర్‌కుమార్, శివప్రసాద్, రాజేంద్రప్రసాద్, ప్రచార కార్యదర్శులుగా మొరిశెట్టి, గుంటుక అంజయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వీరిని సభ్యులు అభినందించారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

కోరుట్ల, ఫిబ్రవరి 13: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మ కాలనీవాసులకు పిలుపునిచ్చారు. పరిశుభ్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం వార్డులో చేపట్టిన పనులను ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా డ్రైనేజీలను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. చెత్తను ఆరుబయట వేయవద్దని మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని సూచించారు. ఇక్కడ మున్సిపల్ జవాన్ రమేశ్, ఆటో డ్రైవర్ పసుల సాయి ఉన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 13: మెట్‌పల్లి మండలం వెల్లుల్ల జడ్పీహెచ్‌ఎస్‌లో తెలంగాణ పీఆర్టీయూ క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, జిల్లా అసోసియేట్ ఉపాధ్యక్షుడు రమేశ్, జిల్లా కార్యదర్శి ఎంబేర్ మనార్‌స్వామి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కవితల పోటీలకు ఆత్మకూర్ విద్యార్థి

మెట్‌పల్లి రూరల్: రాష్ట్రస్థాయికి ఎంపికైన ధనిక్‌ను అభినందిస్తున్న హెచ్‌ఎం

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 13: మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ జడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన పీ. ధనిక్ రాష్ట్రస్థాయి కవిత్వాల పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం జగన్మోహన్ తెలిపారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో జరిగిన కవితల పోటీల్లో 'నీరు - సంరక్షణ' అనే అంశంపై రాసిన కవిత రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈనెల 28న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థి పాల్గొంటాడని చెప్పారు. ధనిక్, గైడ్ టీచర్లను, ఉపాధ్యాయులు అభినందించారు.